నవభూమి

www.navabhoomi.in

6 విజయవాడ శనివారం 21 , జూన్ 2025


# రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పని గంటల పెంచడం దుర్మార్గం





**ఎమ్మిగనూరు,జూన్ 20 (నవభూమి):**కూటమి ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కార్మికుల పని గంటల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ శుక్రవారం రోజున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నర్సింహారెడ్డి, విజేంద్ర తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్నటి రోజున రాష్ట్ర క్యాబినెట్ సమావేశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి,కార్మికుల పని విధానాన్ని 10 గంటలకు మార్చాలని రాత్రి వేళల్లో మహిళలతో పని చేయించాలని నిర్ణయించడం దుర్మార్గమని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలు రద్దుచేసి నూతనంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను అమలు చేసే దాంట్లో భాగంగానే రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం దొడ్డిదారిలో 8 గంటల పని విధానాన్ని 10 గంటలు చేయాలని నిర్ణయించడం జరిగిందని వారు తెలిపారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పనిచేస్తున్నటువంటి ఆశ, అంగన్వాడి,మధ్యాహ్న భోజనం పథకం పనిచేస్తున్న కార్మికులకు అదేవిధంగా ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ సమస్యల పై కార్మిక సంఘాల నాయకులు అదే విధంగా స్కీం వర్కర్స్ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సంఘం నాయకులు కృష్ణవేణి, వెంకటలక్ష్మి, శిరోమణి, మల్లికార్జున గౌడ్,ఎల్లప్ప, శివ, సుంకన్న,ఖాజా, నరసింహులు, నాగరాజు, వీరాంజనేయులుగౌడ్,రాజు, అబ్దుల్ ఖాదర్, సమీర్,తదితరులు పాల్గొన్నారు.

## బహుజన జెఏస్సి జాయింట్ యాక్షన్ కమిటీ నాలుగోవ ఆవిర్భావ దినోత్సవం



**దెందులూరు జూన్ 20 నవభూమి** పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవనంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ బహుజన జెఏస్సి జాయింట్ యాక్షన్ కమిటీ నాలుగోవ ఆవిర్భావ దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి బహుజన జేఏసీ కమిటీ వారు దళిత ప్రజా సమితి ఉపాధ్యక్షులు గాలి ప్రసాద్ బాబు దుస్సాలువతో సత్కరించి షీల్డ్ లను బహుకరించారు . ఈ కార్యక్రమానికి నరసాపురం పార్లమెంట్ సభ్యులు భీమవరం ఇన్చార్జి ప్రముఖ నాయకులు పాల్గొనడం జరిగినది

## ఘనంగా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు




**దెందులూరు జూన్ 20 నవభూమి** ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవలు అందిస్తూ, వేలాది పేదకుటుంబాల జీవితాలలో వెలుగులునింపుతున్న స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి కుమార్తె, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మానేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ వైస్ చైర్ పర్సన్ %ఉ% ఎండి, మహిళలకు మార్గదర్శికురాలు, శ్రీమతి నారా భువనమ్మ కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నామని కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి అన్నారు. భువనేశ్వరి నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని దెందులూరు నియోజకవర్గ మహిళా నాయకురాలు పైడి చింతపాడు గ్రామానికి చెందిన కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి నారా భువనేశ్వర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**జిల్లా గ్రామ పంచాయతీ అధికారి భాస్కర్**



**కోసిగి.జూన్20 (నవభూమి)** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంను విజయవంతం చేయాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి,కోసిగి మండలం స్పెషల్ ఆఫీసర్ అయిన భాస్కర్, పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు మండల అభివృద్ధి కార్యాలయంలో అధికారులతో యోగా దినోత్సవం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కోసిగిలో జరిగే యోగా, దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన సూచించారు. కోసిగి మండలంలో యోగా చేయడానికి 27 వేల మందిని రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని నేడు అనగా శనివారం నాడు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమంజరుగుతుందని,కోసిగి మండలంలో106 సెంటర్లలో యోగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కోసిగి గ్రామ పంచాయతీ లో 18 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు యోగా కార్యక్రమంకు తప్పక హాజరు కావాలని గైరుహాజరు అయిన సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇందులో కోసిగి ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంఇఓ శోభారాణి, పంచాయతీ రాజ్ ఏ ఈ మాలిక్ భాష ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ తిమ్మారాజు, వెలుగు ఎపిఎం సత్యమ్మ ఐసీడీఎస్ సూపర్వైజర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొరిశపాడులో రెవెన్యూ దినోత్సవం వేడుకలు

**కొరిశపాడు, జూన్ 20 (నవభూమి)** కొరిశపాడు తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రోజున రెవెన్యూ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ సుబ్బారెడ్డి నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందితో కలిసి తహసీల్దార్ రెవెన్యూకు సంబంధించిన ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రెవెన్యూ రంగానికి తమ సేవలతో న్యాయం చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకతతో సేవలందించాలని ఉద్యోగులను ఆయన కోరారు. రెవెన్యూ రంగం ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించే కీలక విభాగమని, రెవెన్యూ ఉద్యోగులు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాల్సిన అవసరముందని తహసీల్దార్ సుబ్బారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.



### దోమలు పెరగకుండా తీసుకోవాల్సిన

# జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ

**దెందులూరు జూన్ 24 నవభూమి** మలేరియా జ్వరాలపట్ల విద్యార్థిని విద్యార్థులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అప్పుడే మలేరియా అంతం మనతో సాధ్యపడుతుందని, అప్రమత్తంగా ఉండాలని చలితో కూడుకున్న జ్వరం మలేరియా కావచ్చని అశ్రద్ధ చేస్తే ప్రాణాపాయమని మలేరియా జ్వరాలు వర్షాకాలంలో ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉంది కాబట్టి విద్యార్థులు మలేరియా జ్వరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఏలూరు జిల్లా మలేరియా అధికారి పి ఎస్ ఎస్ ప్రసాద్ సూచించారు మలేరియా నివారణ మసోస్తవ మరియు ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా స్థానిక దెందులూరు మండలం పోతునూరు ఆరోగ్య కేంద్రం కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కాలేజ్ విద్యార్థులకు మలేరియా జ్వరాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్త పట్ల అవగాహన కల్పిస్తూ మనకి ఎక్కువగా హాని చేసే దోమలు మన గృహాలు గృహ పరిసరాలు ఉండే మంచినీటి నిలవ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పరచుకుని అక్కడే వృద్ధి చెంది డెంగ్యూ దోమ పగటిపూట, మలేరియా దోమ రాత్రిపూట కుట్టి మనకు అనేకమైన అంటు రోగాలు అంటించే చిన్న కీటకమని దోమల నిర్మూలన మనతోనే సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారి నీటి నిల్వ ప్రాంతాన్ని కడిగి మూతలు పెట్టుకోవాలని ముఖ్యంగా డ్రమ్ములు నీళ్ల తోటలు కొబ్బరి బొండాలు ఫ్లవర్ వాసులు పూల కుండీలు ఫ్రిడ్జ్ వెనక బాక్స్ ఎయిర్ కూలర్స్ రుబ్బురోలు వాడేసిన కొబ్బరి బొండాలు టైర్లు ఎక్కువ రోజులు వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని , జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని ఆశా కార్యకర్తను ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాలని ఆరతి కేంద్రాల్లో డెంగు మలేరియా పరీక్షలు ఉచితంగా చేస్తారని చూసించారు అనంతరం ర్యాలీ నిర్వహించి





"మలేరియా అంతం మనతోనే ", దోమల నిర్మూలన మనందరి బాధ్యత ", ఫ్రైడే డ్రై డే " మొదలగు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు ఆరోగ్య విస్తరణ అధికారి పొన్నాడ ప్రభాకర్ రావు హెల్త్ అసిస్టెంట్స్ మేకా శ్రీనివాసరావు, సురేష్ ఆరోగ్య కార్యకర్తల సరిత, శార రోజ్ %మీనూ% ప్రవల్లిక, నాగలక్ష్మి ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

### పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులు

# నింపాలన్నదే నా కర్తవ్యం

- అభివృద్ధిలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఒక మోడల్‌గా తీర్చిదిద్దుతాం
- బుక్కపట్నం,ఎనుముల పల్లి చెరువు కట్టపై జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంతపురం జూన్ 20 నవభూమి** పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులతోపాటు 2 రిజర్వాయర్లను నింపడమే నా కర్తవ్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని అన్ని చెరువులను వచ్చే మూడేళ్లలో కృష్ణా జలాలతో నింపుతామన్నారు. అంతకు ముందుగానే చెరువుల కరకట్లను పటిష్టం చేసే విధంగా సాగునీటి కాలువలను మరమ్మత్తులు చేపట్టే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. బుక్కపట్నం చెరువు కట్టపై రూ.13.43 లక్షలతో ,పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుముల పల్లి వద్ద రూ.2.09 లక్షలతో మంజూరైన జంగిల్ క్లియరెన్స్, కాలువ మరమ్మత్తు పనులను శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ చెరువు కరకట్ట మరమ్మత్తుల కోసం కోటి రూపాయలతో ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని ప్రస్తుతం 13.43 లక్షలు నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి రంగాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోలవరం నిర్మాణాన్ని వేగవంతం చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని చెరువులను ఈ మూడేళ్లలో నింపే కార్యక్రమానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువులను నింపి ఈ పుట్టపర్తి నియోజకవర్గాన్ని మరో కోస్తా ఆంధ్రగా మారుస్తామన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ అత్యంత కరువు ప్రాంతమైన సత్యసాయి జిల్లాను సస్య శ్యామలం చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్రంలోనే పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానం లో నిలుపుతారనే నమ్మకం ఈ ప్రాంత ప్రజల్లో బలంగా ఉందని పేర్కొన్నారు. దేశంలో జై సల్మేర్ తరువాత అత్యంత కరువు ప్రాంతం ఈ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కొత్తగా ఏర్పడిన సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం అన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 17 సార్లు కరువు వచ్చిందని గుర్తు చేశారు. వెయ్యి అడుగులు తవ్విన నీరు లభించని పరిస్థితిని ఇలాంటి పరిస్థితుల్లో ఎంతో ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014 లో హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి కృష్ణా జలాలను ఈ ప్రాంతానికి తీసుకొచ్చిన అపర భగీరథుడని కొనియాడారు. 2014 నుంచి 2019 వరకు ఫేస్ 1 ఫేస్ 2 కింద కాల్వపనులు పూర్తిచేసి చెరువులకు నీళ్లు పారించిన నాయకుడు చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన అప్పటి వైసిపి ప్రభుత్వం కనీసం ఒక చుక్క నీరు చెరువులకు తీసుకురాలేకపోయారని విమర్శించారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేసిందని పేర్కొన్నారు. మరి ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం, సత్యసాయి జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు రూ. 400 కోట్లతో హంద్రీ నీవా కాలువ





వెడల్పు పనుల కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్లు ఇచ్చే కార్యక్రమానికి ముందుగా కాలువ గట్లు చెరువుల కరకట్ట కాలువ నిర్మాణాలు పటిష్టం చేయడానికి బుక్కపట్నం చెరువు కట్టపై 13.43 , ఏనుముల పల్లి చెరువు కాలువ పనులకు రూ.2.09 లక్షల తో తొలి విడతగా మంజూరైన రూ 15 .52 లక్షలతో అభివృద్ధి పనులను చేపడుతోందని తెలిపారు. వీటి పనులు పూర్తయితే అన్ని చెరువులకు నీళ్లు తీసుకొచ్చి పుట్టపర్తి నియోజకవర్గాన్ని మరో కోస్తా ఆంధ్రగా మారుస్తామన్నారు. నియోజకవర్గంలో ఒకవైపు సంక్షేమం తో పాటు అభివృద్ధి పనులు ,సాగునీటి పనులు సాగుతున్నాయని గుర్తు చేశారు. అనంతరం ఎనుములపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర ఆలయం, మరియు శివాలయంలో మాజీ మంత్రి తోపాటు , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ఆలయ పూజలు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.పుట్టపర్తి అన్న క్యాంటీన్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు.

# హుస్సేన్ మరణం పార్టీకి తీరనిలోటు

- మంచి నాయకుడిని వైసీపీ కోల్పోయింది
- కుటుంబ సభ్యులను ఓదార్చిన అనంత
- అండగా ఉంటామని భరోసా

**అనంతపురం, జూన్ 20 నవభూమి** రాజీవ్ కాలనీ మాజీ సర్పంచ్ హుస్సేన్ మరణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వ్యక్తిగత పని నిమిత్తం విజయవాడకు వెళ్లిన హుస్సేన్ గురువారం తెల్లవారుజామున తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శుక్రవారం రాజీవ్‌కాలనీలో పార్థివదేహానికి అనంత వెంకటరామిరెడ్డి నివాళి అర్పించారు. హుస్సేన్ సతీమణి, రాజీవ్‌కాలనీ సర్పంచ్ ఆశాబీతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం నింపారు. మంచి నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు అండగా నిలుస్తూ హుస్సేన్ సాగించిన రాజకీయ ప్రస్థానాన్ని అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేసుకున్నారు. వామపక్ష భావజాలంతో ప్రజలకు మంచి చేయాలని ఎల్లవేళలా పరితపించే నాయకుడు హుస్సేన్



అని తెలిపారు. రెండు సార్లు సర్పంచ్‌గా పని చేసి అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో రాజీవ్ కాలనీ అభివృద్ధి కోసం హుస్సేన్ ఎంతగానో కృషి చేశారని చెప్పారు. ఆయన మరణం తననుదిగ్భ్రాంతికి గురి చేసిందని, హుస్సేన్ఆత్మకుశాంతి కలగాలనిప్రార్థించారు.కుటుంబానికి అండగాఉంటామనిభరోసా ఇచ్చారు.

## కోసిగి పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా చంద్రశేఖర్



**కోసిగి జూన్20(నవభూమి)** మేజర్ గ్రామ పంచాయితీ అయిన కోసిగి గ్రామ ఇంచార్జ్ కార్యదర్శిగా చంద్రశేఖర్ శుక్రవారంనాడు బాధ్యలు స్వీకరించారు. ఆదోని మండలం మండిగి పంచాయతీ రెగ్యులర్ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ ను కోసిగి పంచాయితీ కి పై అధికారులు ఇంచార్జ్ కార్యదర్శి గా నియమించారు.ఇప్పటివరకు కోసిగి పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన తిరుమేలేశ్వర రెడ్డి డోన్ మండలం దొర పల్లె పంచాయితీ కి బదిలీ పై వెళ్లడం జరిగింది.

## దెందులూరులో ఘనంగా రెవిన్యూ డే

**వేడుకల్లో పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**రిటైర్డ్ తహసిల్దార్లను సన్మానించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని**



**దెందులూరు జూన్ 20 నవభూమి** అన్ని ప్రభుత్వ శాఖల్లో కెల్లా అత్యంత కీలకమైన శాఖ రెవెన్యూ శాఖ అని ఇలాంటి శాఖలో పనిచేయడం కత్తి మీద సాము అయినప్పటికీ ఎంతో నీతి నిజాయితీలతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులందరూ మంచి పేరు తెచ్చుకోవడం చాలా ఆనందంగా ఉందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు.దెందులూరు మండలం దెందులూరు లో ఎమ్మార్వో కార్యాలయంలో రెవిన్యూ డే సందర్భంగా మండల రెవెన్యూ శాఖ అధికారులు గ్రామ రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి రెవిన్యూ డే వేడుకల్లో పాల్గొని రిటైర్డ్ ఎమ్మార్వోలు కుమార్ , రిటైర్డ్ దెందులూరు తాసిల్దార్ సత్యనారాయణ ని మరియు ప్రస్తుత దెందులూరు ఎమ్మార్వో బి సుమతి గారిని సన్మానించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఈ కార్యక్రమంలో దెందులూరు ఎంపీడీవో శ్రీదేవి పలువురు సర్వేయర్ డిప్యూటీ తాసిల్దార్ అంతర్వేది శ్రీనివాసరావు ఆర్ హేమలత సిబ్బంది

## శ్రీ సీతారామ దాసాంజనేయ స్వామివారి స్థల పురాణాన్ని ప్రారంభించిన ..

**ఎమ్మెల్యే చింతమనేని ,జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు**



**దెందులూరు జూన్ 20నవభూమి** పెదపాడు మండలం ఏపూరు లో దశాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామ దాసాంజనేయ స్వామివారి స్థలపురాణాన్ని ఆవిష్కరించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ , దెందులూరు నియోజకవర్గం జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు, లక్ష్మి , దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, అప్పన్న వీడు శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థాన చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, లతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,కొఠారు ఆదిశేషు స్థల పురాణాన్ని ప్రారంభించారు. తెలుగుదేశం జనసేన భాజపా కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపీ అంబికా

**అనంతపురం జూన్ 20 నవభూమి** సీఎం సహాయ నిధులు ద్వారా వెన్నపూస సరలాదేవి కి చికిత్స ఖర్చుల కోసం మంజూరైన రూ.6,59,323 విలువ గల చెక్కుని వారి కుటుంబ సభ్యులకు అనంతపూర్ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణఅందజేయడం జరిగింది.ఈ సహాయం అందేందుకు తక్షణ చర్యలు తీసుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ కోసం కోట్ల రూపాయలు నిధులు కేటాయించడం జరిగింది అన్నారు. పేదవారు ఆర్థిక స్తోమత లేక మెరుగైన వైద్యం లేనిపక్షంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని వారికి అండగా ఉండాలనే దేశంతో ప్రతి నియోజకవర్గంలోనూ ప్రతి మండలంలోనూ పేద రోగులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి వారి ప్రాణాలను కాపాడుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసి ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.






# క్రమ శిక్షణకు మారుపేరు నారా భువనేశ్వరి

**అనంత పురం జూన్ 20 నవభూమి** సహనం, కర్మ శిక్షణకు మారుపేరు నారా భువనేశ్వరి అని అనంతపురం నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి కొనియాడారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు కుమార్తె, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, మాన్యశ్రీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలతో నగరంలోని హౌసింగ్ బోర్డ్ నందు గల అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారా భువనేశ్వరి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలని 116 టెంకాయలు కొట్టి, దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా బల్లా పల్లవి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మహిళ నారా భువనేశ్వరుని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఒక ముఖ్యమంత్రి కూతురుగా, మరో ముఖ్యమంత్రి భార్యగా, కాబోయే ముఖ్యమంత్రి తల్లిగా సరికొత్త గొప్ప గౌరవం నారా భువనేశ్వరికి దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడు జైలుకు వెళ్లిన సమయంలో నారా భువనేశ్వరి ప్రజల మధ్యలోకి వచ్చి టిడిపి నాయకులకు మనోధైర్యం నింపడాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి నారాయణస్వామి యాదవ్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేష్, టిడిపి నాయకులు మణికంఠ బాబు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు మున్వర్, టిఎన్టియుసి నగర అధ్యక్షుడు పూల బాషా, టిడిపి మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి రజాక్, టిడిపి నాయకులు చెక్క నాగేంద్ర, టైలర్ సీనా, చెర్లోపల్లి రామకృష్ణ, కరణం సత్తి, హనుమాన్, గోవిందు, మహిళా నాయకులు లక్ష్మీనాయుడమ్మ, కవిత, లక్ష్మీదేవి, గౌసియా, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి చాలా బాధాకరం

**ఆయన ప్రజలకందించిన సేవలు మరువలేనివి.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

**పల్లా శ్రీనివాసరావును పరామర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**





**అనంత పురం జూన్ 20 నవభూమి** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి చాలా బాధాకరమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం పల్లా శ్రీనివాసరావును పరామర్శించారు. విశాఖపట్టణం లోని సీతంపేటలోగల పల్లా శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి అక్కడ ఇటీవల స్వర్గస్థులైన మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పల్లా శ్రీనివాసరావుకు, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పల్లా సింహాచలం ఈ ప్రాంతానికి చేసిన సేవలను మరువలేనివని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంతిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, టిడిపి నాయకుడు రాంప్రసాద్ ఇతర అనంతపురం జిల్లా టిడిపి నాయకులు పరామర్శించారు.

## రామయ్య పార్థివదేహానికి ఎమ్మెల్యే ఏలూరి నివాళులు



**కందుకూరు, జూన్ 20 (నవభూమి)** ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి రామయ్య పార్థివ దేహానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నివాళులర్పించారు. కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో ఆయన పార్థివ దేహానికి పూలమాల వేశారు. రామయ్య మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. రామయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. రామయ్య కుమారుడు ఎమ్మెల్సీ శ్రీకాంత్ ను ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.

## ఉప్పలగుప్తం తహశీల్దార్ దివాకర్‌కు ఉత్తమ సేవా అవార్డు



**అమలాపురం . జూన్ 20.నవ భూమి. ప్రతినిధి.** రెవెన్యూ డే దినోత్సవం సందర్భంగా అమలాపురం కలెక్టర్ కార్యక్రమంలో శుక్రవారం నిర్వహించిన వేడుకల లో ఉప్పలగుప్తం తహశీల్దార్ వాసా దివాకర్ కు ఉత్తమ సేవా అవార్డును కలెక్టర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ టి నిశాంతి అందజేసారు. రెవిన్యూ శాఖలో ముప్పయి సంవత్సరాలుగా సేవాదృక్పదంతో పనిచేస్తు అనేక సేవలందించి ప్రజలమన్నలను పొందుతు రెవెన్యూ ఉద్యోగుల సంఘంలో అనేకపదవులు నిర్వహించి ఉమ్మడి రాష్ట్రంలో అంచెలంచెలుగా రాష్ట్ర స్థాయి పదవులు నిర్వహించారు. ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్ర ఉద్యోగుల జె ఎ సి చైర్మెన్ గా వ్యవహరిస్తు ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వ దృష్టి కి తీసుకు వెళ్లి పరిష్కరించడంలో ఎంతో కృషి చేస్తున్నారు. ఆయన సేవలకు గుర్తుగా సత్కరించి మెమెంటో ప్రసంసా పత్రం అందజేసారు. ఈసందర్భంగా ఉద్యోగసంఘాలు ఆయన ను అభినందించారు.

## రోగాంధ్ర వద్దు ఏ యోగాంధ్ర ముద్దు

**ఏపీ ఆకృతిలో విద్యార్థులు**



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ జూన్ 20:** పెద్దపంజాణి ప్రాథమిక పాఠశాల నందు యోగాంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెద్ద పంజాణి విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి ఆధ్వర్యంలో ఏపీ అనే ఆకృతిలో కూర్చుని రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు నిత్య వ్యాయామం లా చేసి వారి ఆరోగ్యాలను మెరుగుపరుచుకోవాలని భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి సారథ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రమంతా పలు కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఇలా ఏపీ ఆకృతిలో కూర్చుని సందేశమిచ్చారు..కార్యక్రమం లో ఉపాధ్యాయులు నాగరాజు,తేజోవతి, ఇందిరాగురుదేవి, పహి మునీసా మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ, ఈకేవైసీ, వివిధ రకాల అప్డేషన్

# ప్రక్రియలు ఇబ్బందులు లేకుండా చేపట్టాలి

- టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- ఎప్పటికప్పుడు ఎల్డీఎం మానిటర్ చేయాలి
- బ్యాంకులు, పోస్టాఫీస్‌ల వద్ద రద్దీ కాకుండా చర్యలు తీసుకోవాలి



**అనంతపురం, జూన్ 20 నవభూమి** తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ, ఈకేవైసీ, వివిధ రకాల అప్డేషన్ ప్రక్రియలకు సంబంధించి బ్యాంకులు, పోస్టాఫీస్ ల వద్ద ఇబ్బందులు లేకుండా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ, ఈకేవైసీ, వివిధ రకాల అప్డేషన్ ప్రక్రియలకు సంబంధించి ఎల్డిఎం నరేష్ రెడ్డి, వివిధ బ్యాంకుల జిల్లా కోఆర్డినేటర్లు, పోస్టాఫీస్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ అప్డేట్ చేయాలని, ఈకేవైసీ కావాలని, వివిధ రకాల అప్డేషన్ జరుగుతోందని, ఎవరైనా పిల్లలు, తల్లులు చనిపోతే అప్డేషన్ మిగిలిపోయిన వారు ఆ ప్రక్రియల్ను చేసుకుంటున్నారని, ఈ ప్రక్రియలను పూర్తి చేసుకోవడానికి పిల్లలు, తల్లిదండ్రులు బ్యాంకులకు, పోస్టాఫీస్ లకు వస్తున్నారన్నారు. బ్యాంకులు, పోస్టాఫీస్ ల వద్ద ఎలాంటి రద్దీ కాకుండా సమయాలను నిర్వహించాలని, అవసరమైతే అదనపు సమయాన్ని కేటాయించాలన్నారు. బ్యాంకులు, పోస్టాఫీస్ లలో షిఫ్ట్ లను ఏర్పాటు చేసి సెక్యూరిటీని ఉపయోగించి క్యూలను మేనేజ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత బ్యాంకులు, పోస్టాఫీస్ అధికారులపై ఉందని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బ్యాంకులు, పోస్టాఫీస్ లను లీడ్ జిల్లా మేనేజర్ తనిఖీ చేయాలని, ఈ ప్రక్రియను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. ఇందులో ఎలాంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఓర్పు, సహనం, క్రమ శిక్షణలకు

# మారుపేరు నారా భువనేశ్వరి

- భువనేశ్వరికి దక్కిన గౌరవం మరెవ్వరికి ఉండదేమో
- నారా భువనేశ్వరి జన్మదిన వేడుకల్లో అర్బన్ టీడీపీ నాయకులు
- పార్టీ కార్యాలయంలో భువనేశ్వరి, మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు




**అనంతపురం జూన్ 20 నవభూమి** ఒ?క ముఖ్యమంత్రి కూతురుగా, మరో ముఖ్యమంత్రి భార్యగా, ఒక కార్యదక్షుడైన యువ నాయకుడి తల్లిగా నారా భువనేశ్వరికి దక్కిన గౌరవం బహుశా మరే మహిళకు దక్కదని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో పెద్ద ఎత్తున ఈ వేడుకల్ని నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఓర్పు, సహనమే కాకుండా క్రమశిక్షణకు మారు పేరు భువనేశ్వరి అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్యం రాజకీయాలు, ప్రజాసేవలో ఉంటే.. ఒక భార్యగా ఎంతో ఓర్పు, సహనంతో వెంట నడిచారన్నారు. ఆయన జైలుకు వెళ్లిన సమయంలో బాధను గుండెల్లో దాచుకుని ప్రజల మధ్యకు వచ్చారన్నారు. రాష్ట్రానికి ఒ?క క్రమశిక్షణ కల్గిన నాయకున్ని అందించిన తల్లి నారా భువనేశ్వరి అన్నారు. త్వరలో నారా లోకేష్ కూడా ముఖ్యమంత్రి అవుతారని అప్పుడు ఆమెకు దక్కిన గౌరవం మరెవరికి ఉండదన్నారు. మరోవైపు బీసీ సామాజిక వర్గం నుంచి వచ్చిన మంత్రి కొల్లు రవీంద్ర అంచలంచెలుగా ఎదుగుతూ మంత్రి కూడా అయ్యారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొని ధైర్యంగా నిలబడ్డారన్నారు. అందుకే ఆయన మరోసారి మంత్రి అయ్యారని గాడితప్పిన ఎక్సైజ్ శాఖను సమర్థవంతంగా నడిపిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు సుందర్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళావాయి వెంకటనారాయణ, బెస్త సేవా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు మేకా చంద్రబాబు, బెస్త సాదికార కమిటీ సభ్యులు చేపల హరి, తెలుగు యువత నాయకులు జశ్వంత్ వ్యాస్, టిడిపి నాయకులు కదిరప్ప, కరుణాకర్, ఈడిగ నాగభూషణం, కరణం ప్రతాప్, బెస్త అంజి, బెస్త అశోక్, సాకే పవన్ , నరేష్, అమర్, సంగ పవన్ కుమార్, దుర్గా ప్రసాద్, సిరిశాల రాంబాబు, తెలుగు మహిళలు రమాదేవి, వరలక్ష్మీ, అయేషా, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## పర్చూరు నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్

# ఫ్యాక్టరీ ఏర్పాటు లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం
- స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**పర్చూరు, జూన్ 20 (నవభూమి)** పర్చూరు నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అజంతా సోయా లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై చర్చలు జరిగాయి. రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై ఆసక్తి చూపిస్తున్నారని, వేలాది ఎకరాల్లో సాగుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ క్రమంలో స్థానికంగా ఆయిల్ ఫామ్ ఉత్పత్తులకు అనుకూలంగా ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే, రైతులకు స్థిర ఆదాయ మార్గాలు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. అయిల్ ఫామ్ ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, ఇది లాభదాయక సాగుగా రైతులకు ఉపకరిస్తుందని వెల్లడించారు. ఆయిల్ ఫామ్ సాగు కోసం అవసరమైన విత్తనాలు, సాంకేతిక సహాయం, మార్కెటింగ్ సదుపాయాలు తదితర అంశాల్లో ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. మార్టూరు మండల ఉద్యాన రైతులు కొత్త పంటల సాగు వైపు మరలేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే చెప్పారు. ఒక్కో హెక్టారుకు విలువ రూ.20,000 వరకు ఉన్న 150 మొక్కలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, హెక్టార్కు నాలుగేళ్ల పాటు సంవత్సరానికి రూ.5,250 చొప్పున మెయింటెనెన్స్ ఖర్చులు కూడా ప్రభుత్వం భరించనున్నదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అజంతా సోయా కంపెనీ ప్రాజెక్టు హెడ్ పాశం సుధాకర్ రెడ్డి, మేనేజర్ సర్తాజ్ బాషా, హార్టికల్చర్ అధికారి హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెవిన్యూ దినోత్సవం వేడుకలు

- ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకం
- నందవరం తహసీల్దార్ శ్రీనివాసులు



**ఎమ్మిగనూరు, జూన్ 24 (నవభూమి):** మండల కేంద్రమైన నందవరం తహసీల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ,రెవెన్యూ దినోత్సవము సందర్భంగా రెవెన్యూ శాఖ యొక్క గొప్పతనం గురించి మాట్లాడటం జరిగింది.ఇందులో మొదటగా రెవెన్యూ శాఖ స్థాపిత సంవత్సరం1772, స్థాపకుడు వారెన్ హెస్టింగ్స్ గురించి మాట్లాడారు. తరువాత రెవెన్యూ శాఖ అనేది ప్రభుత్వంలోనే అత్యంత పాత మరియు ముఖ్యమైన శాఖలలో ఒకటి. ఇది భూ ఆదాయం వసూలు, భూ నమోదు మరియు భూ సంస్కరణల నిర్వహణ వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తుంది. ఇది పాలన, అభివృద్ధి, ప్రకృతి విపత్తుల సమయంలో సహాయం, ఎన్నికల నిర్వహణ మరియు పౌర సేవల లో కీలక పాత్ర పోషిస్తుంది.ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకమైనదని ప్రతి రెవెన్యూ ఉద్యోగి రోజురోజుకు విజ్ఞానాన్ని పెంపొందించుకొని విధులు నిర్వహిస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని తహసీల్దారు శ్రీనివాసులు సూచించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తహసీల్దారు శ్రీనివాసులుకు రెవెన్యూ శాఖ ఆవిర్భావం జరిగిన నుంచి నేటి వరకు జరిగిన అంశాలపై వివరించారు. సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా తొలుత రెవెన్యూ శాఖ స్పందించి సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. అధేవిధంగా దేశం ఆర్థికంగా ఎదగాలంటే కీలకమైనది రెవెన్యూశాఖ అన్నారు. దేశంలో ఎన్నికలు నిర్వహించాలంటే కీలక పాత్ర పోషించేది ఒక్క రెవెన్యూ శాఖలే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అక్బర్ బాషా, శశిధర్ రావు, రీ సర్వే తాసిల్దార్ మహేష్, గ్రామ రెవెన్యూ సర్వేర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.ప్రజల కోసం జీవిస్తూ అనుక్షణం ప్రజల కోసం పరిస్థాపిస్తూ ప్రజా సమస్యలే తన సమస్యలు అనుకొంటూ ప్రజాసేవలో తన కుటుంబాన్ని కూడా విస్మరిస్తూ నిరంతరము ప్రజాశ్రేయస్సు కొరకే పని చేస్తున్న రెవెన్యూ అధికారులందరికి మరియు రెవిన్యూ సోదరి సోదరులందరికి రెవిన్యూ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## దెందులూరులో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు పంపిణీ





**దెందులూరు జూన్ 20 నవభూమి** కూటమి ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుందని ప్రభుత్వ పాఠశాల బలోపేతమే తెలుగుదేశం కూటమి ప్రభుత్వ లక్ష్యమని దెందులూరు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ అన్నారు,శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థుల కిట్లు పంపిణీ కార్యక్రమం దెందులూరు మండలం శ్రీమతి గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాల నందు జరిగినది, ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ శ్రీ గారపాటి కొండయ్య చౌదరి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ మెంబర్ పెనుబోయిన మహేష్ యాదవ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఇప్పిలి, వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంపంగి వేణుగోపాల్ తిలక్. ముళ్ళపూడి సుధాకర్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లిపర భాస్కరరావు, మరీదు మాణిక్యము వెంకటేశ్వరరావు ప్రధానోపాధ్యాయులు శ్రీ వడ్ల పట్ల విజయకుమార్ శ్రీ గారపాటి వెంకటనారాయణ గుళ్ళపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు విద్యార్థినీ విద్యార్థులకు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ కిట్టులను అందించారు పుస్తకాలను టెక్స్ట్ పుస్తకాలను నోట్స్ పుస్తకాలను అందించారు బ్యాగులు రెండు జతలు. షూలు మూడు జతలు బట్టలు ఒక బెల్టు ఒక బ్యాగును విద్యార్థులకు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తెలుగుదేశం నాయకులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ తర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## దెందులూరు మండలం పశువైద్య శాఖ అధికారిగా హరికృష్ణ నియామకం



**దెందులూరు జూన్ 20 నవభూమి** దెందులూరు మండల పశు వైద్య శాఖ అధికారీ గా మున్నంగి హరికృష్ణ బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా దెందులూరు మండలం కొవ్వలి గ్రామీణ పశువైద్యం వైద్యులుగా హరికృష్ణ పని చేయనున్నారు. ఈ సందర్భంగా పలువురు మండల పరిషత్ శాఖ అధికారిగా నియమితులైన హరికృష్ణను అభినందించారు

## నేడు సూర్యలంకలో అంతర్జాతీయ యోగ దినోత్సవం

**బాపట్ల - నవభూమి :** శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా బాపట్ల మండలం సూర్యలంక బీచ్ తీరంలో ఏర్పట్లను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పరిశీలించారు. శనివారం 10వేల మందితో సూర్యలంక బీచ్ లో యోగా సనాలు చేయడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరుకావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. శనివారం ఉదయం 5 గంటలకు యోగాంధ్ర కార్యక్రమం ప్రారంభం అవుతుంద ని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.





నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
శనివారం
21 । జూన్ 2025

# శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



**మర్రిపాడు (నవభూమి)** మర్రిపాడు మండలంలోని ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు చదివే 89 పాఠశాలల విద్యార్థులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి దాతృత్వంతో షుమారు నాలుగు లక్షలు విలువైన నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. విద్యాభివృద్ధికి వారు చేస్తున్న వారి సేవలను ఘనంగా కొనియాడారు. నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధి ద్వారానే మంచి సమాజాన్ని నిర్మించగలమనీ, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ ప్రతిభ కనపరిచిన మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారి రమణయ్య, మండల తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్, మండల అభివృద్ధి అధికారి నాగేంద్ర ప్రసాద్, నెల్లూరు జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు సోమవరపు భాస్కర్ రెడ్డి, చుంచులూరు, చిలకపాడు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్, మారుతి కుమార్, విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ, ఆత్మకూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుడుమల సుధాకర్ రెడ్డి, తెలుగు భారతి సేవా సమితి ప్రతినిధులు శేషారెడ్డి, యానాది రెడ్డి, నరసింహారెడ్డి, గోవిందరెడ్డి, వెంకటరెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వెలిశెట్టి నారాయణరావు, రవీంద్ర కుమార్, మహేశ్వర రెడ్డి, సురేంధ్ర రెడ్డి విజయభాస్కరరెడ్డి, రవీంద్ర రెడ్డి, రాజేంద్ర కుమార్, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ పరిధిలో యోగాంధ్ర



**బాపట్ల - నవభూమి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర-2025 కార్యక్రమం శనివారం ప్రపంచం యోగా దినోత్సవం సందర్భంగా బాపట్ల పురపాలక సంఘం లో సచివాలయలా పరిధిలలో నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి కమీషనర్ యస్.యస్.కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాల్ లో ఇంచార్జి కమీషనర్ యస్.యస్.కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో పురపాలక సంఘ సిబ్బందికి, సచివాలయ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం గం:5:30 నుండి గం:7:30 వరకు సచివాలయాల పరిధిలో ఏర్పాటుచేసిన వేదికలో వార్డు ప్రజలతో యోగా నిర్వహించాలని సూచించారు. ఈ యోగా కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యపరిచి యోగ వల్లన కలుగు ప్రయోజనాలను తెలియజేయాలన్నారు. మన నిత్య జీవితంలో యోగా ని ఒక భాగంగా చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందగలమన్నారు. బాపట్ల పట్టణంలోని 20 సచివాలయాల పరిధిలోని ప్రజలు పెద్ద మొత్తంలో ఈ యోగాంధ్ర-2025 పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశములో మేనేజర్ పి.లక్ష్మయ్య, రెవెన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్ పాల్గొన్నారు.

## చింతలూరులో వికసిత్ భారత్ సంకల్ప సభ



**మాడుగుల జూన్ 21 నవభూమి :** మండలం లోని చింతలూరు గ్రామం లో గురువారం రాత్రి వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించారు. ప్రధానమంత్రి 11 ఏళ్ల సుపరిపాలన గురించి మండల బీజేపీ అధ్యక్షుడు మెల్లిపాక స్వామి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. అనంతరం వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయించి, 70 ఏళ్లు పై బడిన వారికి ఆయుష్మాన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల సంతోషి సుబ్బలక్ష్మి పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ యోగా దినోత్సవానికి 1400 మంది



**మాడుగుల జూన్ 21 నవభూమి:** మాడుగుల మండలం నుంచి విశాఖ ఆర్కే బీచ్ లో శనివారం ఉదయం జరగనున్న యోగా దినోత్సవానికి 1400 మంది ప్రతినిధులు 28 బస్సుల్లో యోగా కార్యక్రమాని కి తరలి వెళ్ళినట్లు ఎంపిడిఓ కె.అప్పారావు తెలిపారు. శుక్రవారం రాత్రి 9 గంటలకు మాడుగుల మండల పరిషత్ కార్యాలయం నుంచి ఈ బస్సులు విశాఖ కు తరలివెళ్తాయని ఆయన చెప్పారు. వీరిలో 100 మంది ప్రజాప్రతినిధులు ఉన్నట్లు ఆయన తెలిపారు.

## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో యోగాంధ్ర ముగింపు

**బాపట్ల - నవభూమి :** గత రెండు రోజులుగా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న యోగాంధ్ర ముగింపు కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. కేర్ యోగా న్యాచురోపతి మెడికల్ కాలేజ్, పిట్టలవారిపాలెం అనుసంధానంతో జరిగిన శిక్షణా తరగతులకు ముఖ్యఅతిథిగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ యోగ పూర్వికులు మనకు ఇచ్చిన ఆస్తి సంపదని యోగా ద్వారా శారీరిక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కొంత సమయం యోగాసనాలకు కేటాయిస్తే ఒత్తిడి నుండి అధికమించవచ్చునని తెలిపారు. సెక్రటరీ మానం నాగేశ్వరావు మాట్లాడుతూ యోగా సాధనతో శరీర ధృఢత్వంతో పాటు మానసిక ఆనందాన్ని పెంపొందించవచ్చునని దానివలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పారేపల్లి చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రమాదేవి, కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి.నిరంజన్ బాబు, కేర్ యోగ న్యాచురోపతి మెడికల్ కాలేజ్ సభ్యులు డాక్టర్ సుచరిత, నాగేశ్వరరావు యోగ బోధకులు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ కే రాజేంద్ర, వై.శృతి, ఫిజికల్ డైరెక్టర్ మల్లికార్జునరావు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



### బియ్యం మాఫీయాల రాజ్యం ఆదోని

# సీజ్ చేసిన 1500 సంచులు

◆ రాత్రికి రాత్రే మాయం ◆ కిమ్మనని కూటమి

**మేసాదేవిడ్( రీజినల్ కో ఆర్డినేటర్ )**



**ఆదోని, జూన్20(నవభూమి):** ఆదోనిలో బియ్యం మాఫీయా చెలరేగిపోతోంది. పోలీసు యంత్రాంగం..రెవెన్యూ యంత్రాంగం..అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూస్తోంది. అధికారుల సమక్షంలో, సివిల్ సప్లయి డైరక్టర్ స్వయంగా సీజ్ చేసిన బియ్యం రాత్రికి రాత్రి గోదాం నుంచి 1500 బస్తాలు మాయమయ్యాయి. ఈ కుంభకోణంలో నవభూమి ప్రతినిధి మేసా దేవిడ్ కలం నుంచి జాలువారుతున్న అక్షర నిజాలు! బియ్యం బస్తాలు మాయమయిన విషయం బయటకు పొక్కి నానా రచ్చ జరుగుతున్నా కూటమి నాయకులు మాత్రం నోరు మెదపడం లేదు. ఆదోనిలో అవినీతి రహిత సమాజాన్నినిర్మిస్తానని, కూకటి వ్రేళ్లతో పెకిలిస్తానని, ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన సాగిస్తానని ప్రగల్భాలు పలికిన బీజేపీ ఎంఎల్ఏ పార్థసారథి కూడా ఈ కుంభకోణం మీద సీరియస్‌గా నోరు మెదపకపోవడం విడ్డూరం. విచారణ జరపమని మొక్కుబడిగా చెప్పి చేతులు దులుపుకున్నారే తప్పా ఎక్కడా సీరియస్‌గా తీసుకున్న దాఖలాలు లేవు. ఆదోని మాజీ ఎంఎల్ఏ సాయిప్రసాద్ రెడ్డితో పాటు ప్రకాష్‌జయిన్, ప్రజాసంఘాలు నిలదీస్తున్నా రెవెన్యూ అధికారులలో గాని, అధికార పార్టీ నాయకులలో గాని, పోలీసు యంత్రాంగంలో గాని పెద్దగాకదలిక లేదు. పోలీసులకు ఫిర్యాదు చేశాం..చేతులు దులుపుకున్నాం అని రెవెన్యూ అధికారులు.. ఫిర్యాదు అందింది విచారణ జరుపుతున్నామని పోలీసులు .. ఇలా అందరూ కాలయాపన చేస్తున్నారు. అంతు చిక్కనిది ఏమిటంటే సాయంత్రం అధికారులు సీజ్ చేసిన గోడౌన్‌నుంచి 1500 బస్తాలు అదే రోజు రాత్రికి రాత్రే ఎలా మాయమయ్యాయి? బస్తాలకు బస్తాలు తరలిపోతుంటే ఎవరిక కళ్లకు కనపడలేదా? కనీసం సీ.సీ. కెమెరాలకు కూడా చిక్కలేదా? చిక్కినా వాటి కళ్లను కూడా కప్పేశారా? ఒక వంద కేజీల బస్తాను తరలిస్తేనే చుట్టుపక్కల అలికిడి ఉంటుంది. అటువంటిది అధికారులు సీజ్ చేసిన గోడౌన్‌ను పగలగొట్టి లోపల ఉన్న 1500 బస్తాల బియ్యాన్ని తరలిస్తుంటే అలికిడి లేదా? రాత్రి పూట గస్తీ తిరిగే పోలీసుల కళ్లకు కూడా కనపడలేదా? తెల్లారితే నింపాదిగా రెవెన్యూ అధికారులు స్పందించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. సబ్ కలెక్టరు ఉన్న ఆదోనిలో 1500 బియ్యం బస్తాలు మాయమయితే కూడా విచారణ చేయండి అంటున్నారే తప్పా ఎక్కడా సీరియస్‌గా తీసుకున్న పాపాన పోలేదు. ఆదోని నుంచి బీహార్‌కు అక్రమ బియ్యం తరలిపోతుండటం ఇప్పుడు కొత్తేమి కాదని వైసీపీ హాయంలో కూడా కొనసాగేదని పలువురు కూటమి నాయకులు మాట్లాడుతుండటం విశేషం. ఇప్పటి కూటమిలో ఈ బియ్యం కుంభకోణం వెనక ఉన్న సూత్రధారులు ఎవరు? పాత్రధారులు ఎవరు? ఆ ఒక్కటి అడక్కు అనే రీతిలో అందరూ వ్యవహరిస్తున్నారు. ఎవరి ఇంట్లోనయినా దొంగలు పడితే సమాచారాన్ని అందుకున్న వెంటనే స్పందించే పోలీసులు ఈ విషయంలో మాత్రం ఎందుకనో నింపాదిగా విచారణ జరుపుతున్నారు. పోలీసుల మీద కూటమి నాయకుల వత్తిళ్లు కాబోలు! ఈ బియ్యం కుంభకోణం వెనుక ఒక రాజకీయ యువ నాయకుడి హస్తం ఉందని ఊరు..వాడ కోడయి కూస్తున్నా .. ప్రజా సంఘాలు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నా అన్ని యంత్రాంగాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయి. ప్రతి నెలా బియ్యం అక్రమ రవాణ జరుగుతున్నా పట్టించుకున్న నాధుడు లేడు. ఐతే బియ్యం మాఫీయ కర్మకొద్ది బియ్యం పట్టుబడినా చివరకు వారిదే పైచేయి అయింది. పట్టుకోండి చూద్దాం అనే రీతిలో సీజ్ చేసిన గోడౌన్ నుంచి 1500 బస్తాలు రాత్రికి రాత్రే తరలించారంటే వారి వెనుక ఉన్న బడా నాయకులు ఎవరు? బడా నాయకుల అండ లేనిదే అంత ధైర్యంగా ఈ పనికి పూనుకుంటారా? నిర్భయంగా బియ్యం మాఫియా చెలరేగిపోతుంటే అన్ని యంత్రాంగాలు చేష్టలుడిగి చూస్తుండటం శోచనీయం. బియ్యం మాఫీయ కూటమిలో బడా నాయకులు ఎవరన్నది అన్నది అందరికీ ఎరుకే! కానీ వాస్తవాలను వెల్లడిరచడానికి మాత్రం అందరికీ బరువే!! అందరూ వైష్ణవులే మరి బుట్టలో చేపలు ఏమయ్యాయి? అనే చందాన గోడవున్‌ల బియ్యం బస్తాలు ఏమయ్యాయి? ఈ బియ్యం కుంభకోణంలో దొంగలు ఎవరు? నిజంగా దొంగలు ఎవరన్నది రెవెన్యూ అధికారులకు తెలియదా? కళ్లున్న కబోధులా? పేదలకు పంచే బియ్యంను మాఫీయా ఇలా బస్తాలకు బస్తాలు బక్కుతుంటే అడిగే నాథుడే లేడా? అడిగితే అందరి నోటా అందరికీ చెప్పే సమాధానం " విచారణ చేస్తున్నాం.."! ఇది తప్పా పెద్దగా కేసులో పురోగతి లేదు..కదలిక లేదు. రాత్రికి రాత్రే బియ్యం మూటలు మాయమయితే తక్షణమే ఎందుకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదు? కేసు ఎందుకు పెట్టలేదు. సీజ్ చేసిన గోడవున్ నుంచి బియ్యం మాయమయితే ఎవరు బాధ్యత వహించాలి? రెవెన్యూ అధికారులు పట్టించుకోరు.. కూటమి నాయకులు కిమ్మనరు... పోలీసులకు వత్తిళ్లు తప్పవు!! ఆదోనిలో కూటమి నాయకులు ఉన్నా చోద్యం చూడాలేతప్పా అధికారులు ఏదో చేస్తారని .. మాఫియాను పట్టుకుంటారని అనుకుంటే కూటమి ప్రభుత్వంలో అది అత్యాశే!! బియ్యం మాఫీయాల రాజ్యం..ఆదోనిలో ఇంకెన్ని కుంభకోణాలు చూడాలో వేచి చూడాల్సిందే! పేదల నోళ్లు కొట్టి 1500 బస్తాల బియ్యం పక్క రాష్ట్రాలకు తరలిస్తున్న మాఫీయా రేపు మరో మూడు వేల బియ్యం బస్తాలను మాయం చేసినా మాయ మశ్చీంద్రా అనుకుంటూ ఉండిపోవాల్సి తప్పా చేసేదేమి లేదు. కూటమి నాయకులలో అటు ఎంఎల్ఏ పార్థసారథి కాని, తెదేపా నాయకురాలు గుడిసె క్రిష్ణమ్మకాని, మాజీ ఎంఎల్ఏ మీనాక్షినాయుడు గాని , జనసేన నాయకులు మల్లప్ప కాని ఎందుకని నోరు మెదపడం లేదు. ఒకవైపు ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే చీమ కుట్టినట్టయినా లేదు..ఎందుకని? పేదల బియ్యం మాయంలో తిలా పాపం తలా పిడికెడు అనుకుందామా? కాలమే సమాధానం చెప్పాలి. కాదు .. కాదు కూటమి నాయకులే సమాధానం చెప్పాలి!!

### మామిడికాయ రైతులకు మద్దతు ధర

# ప్రకటించిన ప్రభుత్వం:ఎంపిడిఓ బాలాజీ





**పెద్దపంజాణి నవభూమి న్యూస్ జూన్ 20** ఈ రోజు పెద్దపంజాణి మండలం రాయలపేట మరియు నాగిరెడ్డిపల్లి నందు ఎంపీడీవో గారి ఆధ్వర్యం లో వ్యవసాయ అధికారి వారు మరియు ఈవో పీ ఆర్ డి వారు మామిడి రైతులకు తోతపురి / బెంగళూర్ జ్యూస్ కొరకు ఉపయోగించే రకం మామిడిని అమ్ముకొనుటకు కింద కనబరిచిన సూచనలు ఇవ్వడం జరిగినది 1. మన ప్రభుత్వం తోతపురి /జ్యూస్ మామిడి కి గాను ఒక్కొక కిలో కి 4రూపాయల మద్దతు ధర ప్రకటించటం జరిగింది. 2. మన జిల్లాలో లోని వివిధ ప్రాంతాలలో ఉన్న అన్ని జ్యూస్ ఫ్యాక్టరిలలో, మండిలదగ్గర, రాంపుల దగ్గర ప్రభుత్వం ఉద్యోగులను విధులలో నియమించటం జరిగింది. 3. రైతులు మామిడి కాయలను పైన తెలిపిన ఏ ప్రదేశం లోనైనా అమ్మకం చేసుకోవచ్చును, రైతులు వచ్చేటప్పుడు వారి ఆధార్, 1బి బ్యాంక్ పాసుబుక్ జిరాక్సు రెండు కాపీలు తీసుకుని వచ్చి, అక్కడ విధులలో ఉన్న ప్రభుత్వం అధికారుల వద్ద ముందుగా నమోదు చేపించుకోవాలి అప్పుడు మాత్రమే రైతుకు ప్రభుత్వం వారినుండి వచ్చే మద్దత్తు ధర నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనికి జమచేయడం జరుగుతుంది. 4. రైతులు పక్వానికి వచ్చిన కాయలు మాత్రమే తీసుకురావలెను, ఈ కొనుగోలు ప్రక్రియ ఆగష్టు నెలవరకు ఉంటుంది కనుక రైతులు తొందరగా పడకుండా, పక్వానికి వచ్చిన కాయలు ముందుగా కోసుకుని, రానివి తరువాత కోసుకుని ఒక క్రమ పద్ధతిలో కాయలు కోత నిర్వహించాలి, పక్వానికి రాని కాయలు కోసి తీసుకుని వెళ్ళినాయెడల మీకు సరైన ధరలు రావు. 5. రైతులు నేరుగా ఫ్యాక్టరీ కి కాయలు తీసుకువెళ్ళాలి అనుకుంటే ముందుగా ఫ్యాక్టరీ వారితో మాట్లాడి, ఏ రోజు కు టోకెన్ ఇవ్వగలరో కనుక్కుని ఆరోజు మాత్రమే కాయలు ఫ్యాక్టరీ కి పంపవలెను, వారిని సంప్రదించకుండా పంపిన యెడల అక్కడ జరిగే ఆలస్యముకు మీరే భాద్యులు ఆగుదురు.

## హిజ్రాలతో దెందులూరు పోలీసులు అవగాహన కార్యక్రమం




**దెందులూరు జూన్ 20 నవభూమి** ప్రజా భద్రత, సౌకర్యాల కోసం పెదవేగి సర్కిల్ పరిధిలో ఉన్న దెందులూరు పోలీసు స్టేషన్ హైవేల పై హిజ్రాల వలన ఎటువంటి రహదారి ప్రమాదాలు జరగకుండా హిజ్రాలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ గారు దెందులూరు ఎస్సై శివాజీ ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్, నూజివీడు డిఎస్పి శ్రీ కె.వి.వి.ఎన్. ప్రసాద్ గారి ఆదేశాల పై ప్రజా భద్రత కొరకు మరియు నిర్వహణ కోసం జిల్లా పోలీసులు జాతీయ రహదారులపై శాఖాగత పర్యవేక్షణ లో భాగముగా, పెదవేగి ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్.హెచ్. రాజశేఖర్, దెందులూరు ఎస్ఐ శ్రీ శివాజీ అధికారులు తమ సిబ్బందితో కలసి ఈ నిఘా కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రధానంగా ఈ రెండు లక్ష్యాల పై దృష్టి సారించింది: 1 ప్రజలకు ఇబ్బంది నివారణ కొరకు హిజ్రా సభ్యుల కొన్ని పనుల వల్ల ప్రజలకు కలిగే అసౌకర్యాలను నివారించడం. 2. రహదారి భద్రత వాహనాల నుండి యాచించడం వంటి పద్ధతుల ద్వారా రహదారిపై ప్రమాదకర పరిస్థితులు ఏర్పడకుండా చూసుకోవడం, వాహనదారుల భద్రతపర మైన అంశాలలో అధిక ప్రాధాన్యత కల్పించడం ఈ సందర్భంగా హిజ్రాలతో మాట్లాడుతూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ స్పష్టమైన హెచ్చరికను జారీ చేసారు: హిజ్రా సభ్యులు బహిరంగ ప్రదేశాలలో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని మేము కోరుతున్నాము. ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యకలాపాలలో నిమగ్నమవుతున్నా, లేదా వాహనదారుల భద్రతకు ముప్పు కలిగించేలా ప్రవర్తిస్తున్నా వారిపై చట్టా ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటాము హెచ్చరించిన పెదవేగి ఇన్స్పెక్టర్ గారు.

## నేడు సీపీఐ బాపట్ల జిల్లా 2వ ఆహ్వాన సంఘ ఏర్పాటు సమావేశం

### సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

**బాపట్ల - నవభూమి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బాపట్ల జిల్లా రెండవ మహాసభ ఆహ్వాన సంఘ ఏర్పాటు సమావేశం శనివారం అద్దంకి పట్టణంలోని భూపేష్ భవన్ (సిపిఐ నియోజకవర్గ కార్యాలయం) సాయంత్రం 4:30 గంటలకు జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ కామ్రేడ్ జల్లి విల్సన్ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. బాపట్ల జిల్లా సీపీఐ కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, నియోజకవర్గం మండల, గ్రామ శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు, శ్రేయోభిలాషులు అందరూ సకాలంలో హాజరు కాగలరని కోరారు.

## భూములు విభజనకు ఫీజు మినహాయింపు: కలెక్టర్ నిశాంతి



**అమలాపురం జూన్ 20. నవభూమి ప్రతినిధి:** భూములు విభజనకు ఫీజు మినహాయింపు సర్వే పూర్తి కాబడిన గ్రామముల యందు వెబ్ ల్యాండ్ 2.0 లో జాయింట్ పట్టాదారు లుగా నమోదు కాబడిన భూ యజమానులు వారియొక్క భూములను విభజన చేయుటకు ప్రభుత్వంవారు నిర్దేశం చిన 500 రూపాయల రుసుమును పూర్తిగా మినహాయించి ఉచిత%శీ% గా ఈ సేవను పొందుట కు అవకాశము కల్పించ దమైనదని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి.. శుక్రవారం ప్రకటనలో తెలిపారు . దీనికి గాను కేవల%శీ% నామ మాత్రపు దరఖాస్తు రుసుము 50 రూపాయ లను గ్రామ సచివాలయ ము నందు చెల్లించి జూన్ 30వ తేదీ లోపు దర ఖాస్తు చేసుకోవాలని ఈ సదా వకాశాన్ని జాయింట్ పట్టాదారులు అందరూ ఉపయోగించుకుని జాయింట్ పట్టాలను విడివిడిగా విభజన చేయించుకోవలసినదిగా కోరారు. దీనివలన ప్రభుత్వ సంక్షేమ పథకాలైన "అన్నదాత సుఖీభవ", "తల్లికి వందనం" మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులుగా గుర్తించబడతారన్నారు కావున జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడిన భూ యజ మానులు జాయింట్ పట్టా విభజన కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలసినదిగా తెలియజేశారు.

## మామిడికుదురు మండల టిడిపి అధ్యక్షుడిగా బోనం బాబు



**మామిడికుదురు. జూన్20. నవభూమి.** అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం టిడిపి అధ్యక్షుడిగా బోనం బాబు ఎన్నికయ్యారు పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా శుక్రవారం మామిడికుదురులో ఎన్నికలు నిర్వహించారు ఈ ఎన్నికల్లో 36 ఓట్లుగాను బోనం బాబుకు 20 ఓట్లు రాగా ప్రత్యర్థి నందు బాబుకు 15 ఓట్లు పోలయ్యాయి ఐదు ఓట్లు మెజార్టీతో బోనం బాబు మండల పార్టీ అధ్యక్షుడిగా . విజయం సాధించారు. ఆయన విజయం పట్ల మండల టిడిపి కార్యకర్తలు నాయకులు అభిమానులు అభినందించారు.

## ప్రధాని సభను విజయవంతం చేయాలి



**పొందూరు, నవభూమి :** అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా ఈ నెల 21న విశాఖలో నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రత్యేకఅతి?థిగా పాల్గొంటున్న ప్రధాని నరేంద్రమోదీ సభను విజయవంతం చేయాలని పీయూసీ చైర్మన్ కూన రవికుమార్, ప్రత్యేక పరిశీలకులు పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అధికారులను, నాయకులను కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సభ విజయవంతంపై నాయకులు, అధి కారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ముఖ్యంగా యువత ఈ సభలో పాల్గొనేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సీహెచ్ రామ్మోహన్, టీడీపీ నాయకులు ఎ.రాము, చింతాడ వాసుదేవరావు, బలగ శంకరభాస్కర్, సీపాన శ్రీరంగనాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ధర లేక దిగాలు

**కురుపాం, నవభూమి :** ఉమ్మడి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. పంటకు గిట్టుబాటు ధర లేక తలలు పట్టుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 27.5 శాతం నుంచి 16.5 శాతానికి తగ్గించింది. ఈ కారణంగా ఆయిల్ పామ్ గెలల ధర పతనమైంది. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. కేంద్ర సర్కారు చర్యలతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. వాస్తవంగా ఉమ్మడి జిల్లాలో ఏడు వేల హెక్టార్లలో సుమారు నాలుగు వేల మంది ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారు. నాలుగు వేల ఎకరాల్లో పాత తోటలు ఉండగా, మరో 3 వేల ఎకరాల్లో పంట రానున్న ఆరు నెలలు, ఏడాదిలో చేతికి రానుంది. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణంలో రాష్ట్రంలోనే ఉమ్మడి జిల్లా ద్వితీయ స్థానంలో ఉంది. కాగా సాగు ఖర్చుల కంటే తక్కువ ధర రావడంతో గతంలో చాలామంది రైతులు తోటలను తొలగించారు. ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించారు. అయితే ఇటీవల కాలంలో ధర ఆశాజనకంగా ఉండడంతో మళ్లీ ఆయిల్‌పామ్ సాగుపై మొగ్గు చూపారు. కాగా కేంద్రం దిగుమతి సుంకాన్ని తగ్గించడంతో గెలల ధర తగ్గింది. గత నెలలో టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ20,290 వరకు ఉండేది. దిగుమతి సుంకం తగ్గించిన తర్వాత రూ.18,600 కు ధర పడిపోయింది.



# కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అండ

**అనంతపురం జూన్ 20 నవభూమి** కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు ఇంటి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కొత్తచెరువు మండలం మైల సముద్రం గ్రామానికి చెందిన ఎన్ .కళావతికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 1,75,014 ల చెక్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పేదలు అనారోగ్య భారిన పడి లక్షలాది రూపాయలు వైద్యానికి ఖర్చు పెట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విధాలుగా అండగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రవేట్ ,కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం ద్వారా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కొంత ఆర్థిక సహాయాన్ని కల్పించి వారి కుటుంబాలలో వెలుగులు ప్రసాదించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద కొడుకుగా ఆదుకుంటున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంధ్ర ప్రదేశ్‌యే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

**ప్రతి ఒక్కరూ యోగా డే లో పాల్గొనాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపు**

**21న హిందూపురంలో జరిగే యోగాంధ్ర దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరు**





**అనంతపురం జూన్ 20 నవభూమి** ఆరోగ్యంధ్రాప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రతిఒక్కరూ ఆయా ప్రాంతాల్లో నిర్వహించే యోగా కార్యక్రమంలో భాగస్వాముయలు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ వ్యాప్తంగా 2 కోట్ల మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విశాఖ పట్నం లో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు,ఎమ్మెల్యేలు ఎంపీలతో కలసి సుమారు 5లక్షల మంది తో యోగా డే నిర్వహిస్తున్నారని తెలిపారు. యోగా చేయడం వల్ల మనిషి ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అందుకే రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం చేపట్టారని అందరూ ఇందులో భాగస్వామ్యులు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సత్యసాయి జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో హిందూపురం లో ఉదయం 6.30 గంటలకు నిర్వహించే యోగా దినోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు.

# దారి సమస్య తీర్చాలని వినతి



**అనంతసాగరం నవభూమి :** అనంతసాగరం మండల కేంద్రంలోని కాలని కు వెళ్ళే దారిలో వర్షపు నీళ్ళు నిలవకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనంతసాగరం మండల అభివృద్ధి అధికారి గారికి, అనంతసాగరం పంచాయతీ కార్యదర్శి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ కాలనివాసులకు సైడ్ కాలువలు మరియు సిమెంట్ నిర్మించి రోడ్డు పై వర్షపు నీళ్ళు నిలబడకుండ చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి ఇంటింటికి తిరిగి సంతకాలు సేకరించడం జరిగిందని సంతకాలతో కూడిన ప్రజల విన్నపానికి, అనంతసాగరం పంచాయతీ కార్యదర్శి గారికి అందజేయడం జరిగిందని అన్నారు. కాలని నందు కెనరా బ్యాంకు మరియు రెండు ప్రైవేటు పాఠశాల లు ఉన్నాయి, ఎప్పుడూ స్కూల్స్ కు వెళ్లే విద్యార్థులతో మరియు బ్యాంక్ పని మీద వచ్చే వారితో రద్దీగా ఉంటుంది. అయితే గతంలో వేసిన సిమెంట్ రోడ్డు దెబ్బతిని గోతులు పడుతున్నాయి. అలాగే వర్షం పడితే నీళ్లు పోయే మార్గం లేక రోడ్డు పై నిలబడి పోతున్నాయి.దీని వల్ల ప్రజలు ఆ మార్గంలో వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కావున కాలని కి సైడ్ కాలువలు మరియు సిమెంట్ రోడ్డు నిర్మించాలని, రాబోయేది వర్షాకాలం కావున వర్షపు నీళ్ళు రోడ్ల పై నిలబడకుండా చర్యలు తీసుకోవాలనీ ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కమిటి సభ్యులు డాక్టర్ సుబ్బారాయుడు, సిపిఎం అనంతసాగరం కార్యదర్శి జక్రయ్య, మీరా మొహిద్దిన్, మెడతాటి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర వైపు ప్రపంచం చూస్తోంది

**రణస్థలం, నవభూమి :** యోగాంధ్ర వైపు ప్రపంచం చూస్తుందని, యోగా సాధనతో సంపూర్ణమైన ఆరోగ్యం పొందవ చ్చునని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళిశాఖా మంత్రి ఎస్.సవిత అన్నారు. ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన అధ్యక్షతన యోగాంధ్ర కార్యక్రమ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. ఈనెల 21న విశాఖలో జరగనున్న యోగా కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు గిన్నీస్ బుక్కు ఎక్కనున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ఒక భాగం కావాలని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి 10 వేల మంది హాజరుకానున్నరని, వీరి కోసం బీమిలి బీచ్ రోడ్డులో (సీ-117, సీ-126 ) కంపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు, రామాంజనేయులు, కూటమి నాయకులు శ్రీనివాసరెడ్డి, విశ్వక్సేన్, చౌదరి బాబ్జీ, పొగిరి సుగుణాకర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఎస్టీ విభాగాన్ని బలోపేతం చేయండి

◆ **సాకే మహేష్‌కు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత సూచన**



**అనంతపురం, జూన్ 20 నవభూమి** వైఎస్ఆర్‌సీపీ ఎస్టీ విభాగాన్ని బలోపేతం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నాయకులకు సూచించారు. ఎస్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితుడైన సాకే మహేష్ శుక్రవారం సాయంత్రం అనంతను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు అనంత ఇంటి వద్దకు చేరుకుని సంబరాలు చేసుకున్నారు. బాణాసంచ కాలుస్తూ జై జగన్.. జై అనంత అంటూ నినాదాలు చేశారు. గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థ్యవంతంగా నిర్వర్తించాలని సాకే మహేష్‌కు సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళిత, గిరిజనులపై దాడులు అధికం అయ్యాయన్నారు. ఇటీవల అనంతపురంలో గిరిజన విద్యార్థిని హత్యకు గురైన విషయాన్ని ప్రస్తావించారు. మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైసీపీ ఎస్టీ సెల్ తరఫున పోరాటం చేయాలన్నారు. ఏడాది వ్యవధిలోనే ప్రభుత్వం తీవ్రమైన ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందని తెలిపారు. వైఎస్ జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు మధ్య తేడాను ప్రజలకు వివరించి చైతన్యవంతుల్ని చేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకెళ్లాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. పదవులు అందుకున్న వారంతా సమన్వయంగా పని చేయాలని, మరోసారి వైసీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, ఎస్టీ సెల్ నగర ఉపాధ్యక్షుడు సాకే రాజు, వైసీపీ నాయకులు సాకే కొత్తరాయుడు, సాకే గంగయ్య, రసూల్, అఫ్రిది, సాకే మల్లి, గుజ్జల అనిల్, రమేష్, చాందు, నూర్, శశి, జయ, సాకే రవి, కృష్ణ, సాకే రమణ, యువజన విభాగం నగర అధ్యక్షుడు శ్రీనివాసదత్త, మైను, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తీరంలో మత్స్యకారులు ఆందోళన

◆ **ఇసుక దిబ్బలు చదును చేసి రిసార్టులు నిర్మాణం**

◆ **మత్స్యకార ప్రజాసంఘాల డిమాండ్**





**బాపట్ల - నవభూమి :** బాపట్ల చీరాల మండలాల మధ్య ఉన్న సముద్ర తీరం ఉధృత్తంగా మారింది.... 9 గ్రామాలకు చెందిన మత్సకారులకు జీవనాధారంపై రియలర్టర్లు రిసార్టులు నిర్మాణదారులతో మా జీవనం అగమ్యగోచరంగా మారుతుందని ఆందోళనతో అట్టడుకుతుంది. రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారుల సహకారంతో సీమౌత్ మూసివేసి, తీరంలోని ఇసుక దిబ్బలను చదును చేసిన బుర్ల వెంకటరావు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,సీమౌత్ పునరుద్ధరించాలని మత్స్యకార, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి.శుక్రవారం ఉదయం బాపట్ల చీరాల మండలాల సరిహద్దు సముద్ర తీర ప్రాంతంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ పరిధిలో బుర్ల వెంకటరావు నిర్మించిన రిసార్ట్ వద్ద 9 గ్రామాల మత్స్యకారులు ఆందోళనకు దిగారు. ఆందోళన చేస్తున్న మత్స్యకారులకు మద్దతుగా మత్స్యకార సంఘాలు ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీలు మద్దతుగా నిలిచాయి.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫిషర్మెంట్ జేఏసీ నాయకులు హైకోర్టు న్యాయవాది సైకం రాజశేఖర్ మాట్లాడుతూ, సీమౌత్ మూసివేసి ఇసుక దిబ్బలను చదువుచేసిన బుర్ల వెంకటరావు తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మత్స్యకారులకు మద్దతుగా నిలవాల్సింది పోయి,బుర్ల వెంకటరావుతో కుమ్మక్కు అయ్యి ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ప్రజా ద్రోహానికి పాల్పడుతున్నారని రాజశేఖర్ ఆరోపించారు. సముద్ర తీరం కబ్జా చేసిన రియల్టర్లను గుర్తించి వారిపై చర్యలు తీసుకునేందుకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమగ్రంగా దర్యాప్తు చేసి సర్వే నిర్వహించి సీమౌత్ ను పునరుద్ధరించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ దేనని ఆయన అన్నారు. సమపరిష్కారమయ్యేంత వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరని అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించని పక్షంలో తాము హైకోర్టు ను ఆశ్రయిస్తామని ఆయన జిల్లా అధికారులను హెచ్చరించారు.ఆల్ ఇండియా బి.ఎస్.పి స్టేట్ కోఆర్డినేటర్ బి.పరంజ్యోతి మాట్లాడుతూ మత్స్యకారులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వ యంత్రాంగం రియల్ ఎస్టేట్ దోపిడి దొంగలకు మద్దతుగా నిలబడటం విచారకరమన్నారు. గత రెండు మాసాలుగా వేట నిలుపుదల చేసిన మత్స్యకారులు ప్రస్తుతం సముద్రంలోకి బోట్లు తీసుకువెళ్లడానికి ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడడానికి కారణమైన వెంకటరావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాదు మాట్లాడుతూ 9 గ్రామాల మత్స్యకారుల పెద్దలు మత్స్యకార గ్రామాల కు సహకరిస్తూ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఐకమత్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.భారత కమ్యూనిస్టు పార్టీ చీరాల ఇన్చార్జి ఎన్ బాబురావు న్యాయమైన మత్స్యకారుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు మత్స్యకారులకు వెన్నంటి ఉంటాయని తెలిపారు.ఆందోళనలో ఉద్రిక్తత గత వారం రోజులు జరుగుతున్న ఆందోళనలో కొనసాగింపుగా శుక్రవారం ఉదయం జరిగిన ఆందోళనలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. తాత్కాలికంగా బోట్లు సముద్రంలోకి వెళ్లేందుకు బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు జెసిబి తో కొండ రాళ్లు తొలగించేందుకు ప్రయత్నం చేయగా, ప్రజా సంఘాలు మత్స్యకారులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు మత్స్యకారులకు మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సి మౌత్ ని కూర్చున్న బుర్ల వెంకట్రావు సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మత్స్యకారులు రిమాండ్ చేయగా, ఫిర్యాదు ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పి రామాంజనేయులు ప్రకటించడంతో మత్స్యకారులు శాంతించారు.జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి సి మౌత్ సందర్శించాలని,రియల్ ఎస్టేట్ రిసార్ట్స్ యాజమాన్యాలకి సహకరించిన అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు నినాదాలు చేశారు.ఆందోళన చేస్తున్న మత్స్యకారులకు మద్దతుగా నిలిచిన వారిలో సీపీఐ పార్టీ ప్రతినిధులు,ఆల్ ఇండియా బి.ఎస్.పి ప్రతినిధులు డి.జగన్మోహన్రావు,ధరణికోట లక్ష్మీనారాయణ,కాటి మార్కు, చీరాల నియోజవర్గ అభివృద్ధి సాధన సమితి ప్రతినిధులు శీలం రవికుమార్,అడ్వకేట్ ఆమెన్ జోసెఫ్,ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత మత్స్యకారుల ఐక్యవేదిక ప్రతినిధులు జి.నాగార్జున, కే.రవీంద్ర,పొన్నపూడి జాలయ్య,సూరిబాబు వూసపల్లి,చేపల గాలియ్య,ఏరిపిల్లి రమణ,చొక్కా రాంబాబు,బాధిత మత్స్యకార తొమ్మిది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# షాపింగ్ సందడి

**నరసన్నపేట, నవభూమి :** పండగ సీజన్ మాదిరి జిల్లాలో ఎక్కడ చూసినా మార్కెట్ సందడి కనిపిస్తోంది. వస్త్రదుకాణాలు, పుస్తకాలు, బ్యాగ్‌లు, షూలు, సైకిళ్లు తదితర విక్రయ కేంద్రాలతోపాటు బంగారం షాపులు జనంతో నాలుగు రోజుల నుంచి కిటకిటలాడుతున్నాయి. శ్రీకాకుళంతోపాటు ఇచ్ఛాపురం, టెక్కలి, పలాస, నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం తదితర ప్రాంతాల్లో షాపులన్నీ కొనుగోలుదారులతో రద్దీగా ఉన్నాయి. ప్రభుత్వం 'తల్లికి వందనం' నిధులు జమ చేయడమే ఇందుకు కారణమని స్పష్టమవుతోంది. ఇటీవల ప్రభుత్వం ఒకటో తరగతి నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సంబంధించి.. వారి తల్లుల బ్యాంకు ఖాతాల్లో 'తల్లికి వందనం' పథకం పేరిట రూ.13వేలు చొప్పున నిధులు జమ చేసిన విషయం తెలిసిందే. ఈ డబ్బులతో అందరూ సంతోషంగా షాపింగ్ చేస్తూ.. తమకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేసుకుంటున్నారు. వాస్తవానికి జూన్‌లో వ్యాపారాలు డల్‌గా ఉంటాయి. కానీ, సీఎం చంద్రబాబు పుణ్యమా? అని తమ వ్యాపారాలు జోరందుకున్నాయని వ్యాపారులు కూడా సంబరపడుతున్నారు. విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు పడడంతో.. పండగ సీజన్ మాదిరి వ్యాపారాలు సాగుతున్నాయని పేర్కొంటున్నారు.'తల్లికి వందనం'.. పిల్లల్లో ఆనందం జమ్ము గ్రామానికి చెందిన రావాడ తనూజ నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. జమ్ము నుంచి సుమారు మూడు కిలోమీటర్ల మేర దూరంలోని ఉన్న పాఠశాలకు ఆటోలో వెళ్లి వచ్చేది. ప్రభుత్వం ఇటీవల తల్లికి వందనం పథకం కింద తనూజ తల్లి రమణమ్మ బ్యాంకు ఖాతాలో రూ.13వేలు జమ చేసింది. ఆ డబ్బులను సద్వినియోగం చేసేలా తనూజ కోసం ఆమె తల్లిదండ్రులు రమణమ్మ, కృష్ణ సైకిల్ కొనుగోలు చేశారు. రెండు రోజులుగా ఆ సైకిల్‌పైనే పాఠశాలకు వెళ్లి వస్తుండడంతో తనూజలో ఆనందం వ్యక్తమవుతోంది. ఇదే మాదిరి చాలామంది తల్లిదండ్రులు 'తల్లికి వందనం' పథకానికి గుర్తుగా సైకిళ్లు, వెండీ పట్టీలు, కొద్దిపాటి బంగారు ఆభరణాలను కొనుగోలు చేస్తున్నారు.గతంలో ఒక్కరికే.. ఇప్పుడు అందరికీ..వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకున్నా 'అమ్మఒడి' పథకం ద్వారా కేవలం ఒకరికి మాత్రమే లబ్ధి చేకూర్చేవారు. అది కూడా గతేడాది ఎగనామం వేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వస్తే 'తల్లికి వందనం' పథకం కింద ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ రూ.13వేలు చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేసి చూపించారు. జిల్లాలో 2,28,659 మంది విద్యార్థులకు సంబంధించి 1,52,563 మంది తల్లులు ఈ పథకానికి అర్హులుగా గుర్తించారు. సుమారు అన్ని ఇళ్లల్లో ఇద్దరు పిల్లలకు రూ.26వేలు, ముగ్గురు నుంచి ఐదుగురు పిల్లలున్నవారికి ఒక్కొక్కరికి రూ.13వేలు చొప్పున తల్లుల ఖాతాల్లో ఇటీవల జమ చేశారు. ఎన్నో కుటుంబాలకు లబ్ధి కలగడంతో.. వాటిని సద్వినియోగం చేసుకునేలా.. వస్తువులు.. బంగారం ఆభరణాలు.. ఇతరత్రా వాటిని కొనుగోలు చేసుకుంటున్నారు. మరోవైపు పాఠశాలలు తెరచుకున్న వేళ.. శ్రీకాకుళంలో ఏడురోడ్ల జంక్షన్‌లో ఉన్న వస్త్రదుకాణాలు, బుక్ స్టోర్స్.. బ్యాగ్‌లు, షూస్ దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. పాత బస్టాండ్ వద్ద రిలయన్స్ మార్ట్, డేఅండ్‌నైట్ జంక్షన్ వద్ద రిలయన్స్ డిజిటల్‌తోపాటు ప్రముఖ షాపింగ్ మాల్స్, ఫర్నిచర్ దుకాణాల్లో రద్దీ కనిపిస్తోంది. రామలక్ష్మణ జంక్షన్, ఏడురోడ్ల జంక్షన్ వద్ద ఉన్న సైకిల్ షాపుల్లో కూడా జోరుగా విక్రయాలు సాగుతున్నాయి. కొంతమంది తల్లులు.. తమకు వచ్చిన డబ్బులతో కొద్దిపాటి బంగారు ఆభరణాలను, వెండి పట్టీలు కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. మరికొంతమంది టీవీలు, ఫ్రిజ్‌లు కొనుగోలు చేస్తున్నారు. ఇలా జిల్లావ్యాప్తంగా అన్ని దుకాణాల్లోనూ సందడి కనిపించడంతో వ్యాపారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# డాక్టర్ డివిఆర్ సైనిక పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**బాపట్ల - నవభూమి :** ఇంకొల్లులో ఏర్పాటు చేసిన డాక్టర్ డివిఆర్ సైనిక పాఠశాలను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పరిశీలించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభం కానున్న పాఠశాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఇంకొల్లు మండలం ఇంకొల్లు గ్రామంలో కలెక్టర్ పర్యటించారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యా బోధన నిర్వహించే సంబంధిత సదరు పాఠశాల భవన సముదాయాన్ని ఆయన పరిశీలించారు. 8 ఎకరాలలో నిర్మించిన ఆ పాఠశాల తరగతి గదులు, వసతి గృహం సదుపాయాలపై ఆరా తీశారు. పాఠశాల నిర్వహణకు ప్రభుత్వ అనుమతులపై వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. 72 గదులతో నిర్మించిన భవన సమదాయం నాణ్యతా ప్రమాణాలపై ఆరా తీశారు. విద్యాశాఖ మంత్రి కార్యక్రమం ఖరారు కాగానే ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, డీఈవో పురుషోత్తం, తహసిల్దార్ ఏ వి ఎస్ శ్రీనివాస్, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

# కాలువల్లో పూడికతీతలని చెప్పి.. గుర్రపుడెక్క తొలగించారు



**బిక్కవోలు, నవభూమి :** బిక్కవోలు మండలంలో ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకూ ఉపాధిహామీ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో జరిగిన రూ.11,98,76,310ల పనులపై సామాజిక తనిఖీలు జరిపామని డ్వా మా పీడీ ఎ.నాగమల్లేశ్వరరావు తెలిపారు. స్థాని క మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ తేతలి సుమ అధ్యక్షతన మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ ఈనెల 1 నుంచి 18 వరకూ మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన పనులను ఎస్ఆర్ పీ, డీఆర్‌పీల ఆధ్వర్యంలో గ్రామ ఆడిటర్లు తనిఖీలు జరిపారని వాటిని గ్రామా ల వారీగా వివరిస్తున్నారన్నారు. ముందుగా ఆర్ ఎస్.పేట, ఆరికరేవుల, బిక్కవోలు, రంగాపురం, కాపవరం, ఊలపల్లి, ఇల్లపల్లి గ్రామాల్లో జరిగిన పనుల్లో అవకతవకలను డీఆర్‌పీలు ప్రసాదరావు, నల్లబాబు, బాబ్జి, జయప్రకాష్, రవికిరణ్ సభలో వివరించారు. వీటిలో ఎక్కువగా పనులు జరిపిన చోట బోర్డులు పెట్టకుండా పెట్టినట్లు, కాలువల్లో పూడికతీతలకు బదులు గుర్రపుడెక్క తొలగించడం, జాబ్ కార్డు దారులందరికీ పను లు కల్పించకపోవడం, పనులు చేసే చోట ప్రథ మ చికిత్స పెట్టెలు, టెంట్‌లు వేయకపోవడం, డ్రైయిన్లు పూర్తిస్థాయిలో నిర్మించకపోవడం వం టివి వున్నాయి. ఇంకనూ మిగిలిన గ్రామాలైన తొస్సిపూడి, పందలపాక, కొంకుదురు, కొమరిపా లెం, మెళ్లూరు, బలభద్రపురం గ్రామాల్లో కనుగొన్న అవకతవకలను వివరించవలసి ఉంది. ఇంకనూ ప్రజావేదిక కొనసాగుతుంది. కార్యక్రమంలో సోషల్ ఆడిట్ డిప్యూటీ డైరెక్టర్ బి.రా మారావు, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ రత్నకుమారి, ఎస్‌టీఎం గౌరిశంకర్, అంబుడ్స్‌మెన్ భాషా, ఎం పీడీవో శ్రీనివాస్, ఏపీవో అగస్టిన్, కూటమి నాయకులు చౌదరి, దుర్గారెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, త్రిమూర్తులు, రెడ్డి శ్రీను, పడాల చినబుజ్జి, నల్లమిల్లి సుబ్బారెడ్డి, డీవీఆర్, అప్పలస్వామి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్రకు సమాయత్తం కావాలి



**పార్వతీపురం, నవభూమి :** జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21న జరగనున్న యోగాంధ్ర కార్యక్రమానికి సమాయత్తం కావాలని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడుతూ.. 'అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం ఏడు గంటల నుంచి 8 గంటల వరకు విశాఖలో జరిగే యోగాంధ్రలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పాల్గొనున్నారు. అదే సమయంలో జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 3,150 వేదికల వద్ద యోగా కార్యక్రమం నిర్వహించాలి. ఇప్పటికే నమోదు చేసుకున్న 5.42 లక్షల మంది ఆ రోజు యోగాంధ్రలో పాల్గొనేలా అధికారులు చర్యలు చేపట్టాలి. ప్రజలతో పాటు మంత్రులు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములయ్యేలా చూడాలి. అదే రోజు స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఉంటుంది. డీఏ జుగా ద్వారా ప్రతి గిరిజన కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలి.' అని తెలిపారు.ఈ సమావేశంలో డీఆర్వో కె.హేమలత డీఎంహెచ్‌వో ఎస్.భాస్కరరావు, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, డీపీవో టి.కొండలరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, గిరిజన సంక్షేమశాఖ డీడీ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర స్థాయి యోగాంధ్ర పోటీల్లో విజేతలుగా నిలిచిన పది మంది జిల్లా వాసులను కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అభినందించారు. గురువారం తన చాంబర్‌లో కలిసిన విజేతలను ప్రశంసిస్తూ జిల్లాకు మంచి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు ద్వితీయ స్థానం రావడంపై హర్షం వ్యక్తం చేశారు.నేడు రెవెన్యూ దినోత్సవం జిల్లాలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో వేడుకలు నిర్వహిస్తామన్నారు.